ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
16
సోమవారం 21 ఆగస్టు 2017



నిధుల కొరతతో పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన నక్కవాగు బ్రిడ్జి పనులు



ఎత్తు తగ్గింది

- ఇంజనీర్ల తప్పిదంతో నిలిచిన నక్కవాగు బ్రిడ్జి పనులు
- అంచనా పెరగడంతో నిధుల కొరత
- మధ్యలోనే చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు

16

నల్లవాగుకు
జలకళ

- ప్రాజెక్టులోకి భారీగా చేరుతున్న వరదనీరు
- పూర్తిస్థాయి నీటిమట్టం 1493 అడుగులు
- ప్రస్తుత నీటిమట్టం 1491 అడుగులు
- రైతుల హర్షం



నిండుకుండను తలపిస్తోన్న నల్లవాగు ప్రాజెక్టు

16



బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి టి.అభిషేక్‌గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం కార్యకర్తలు, అభిమానులు మధ్య పటాన్‌చెరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.

విద్యార్థుల లెక్క పక్కా



- పాఠశాలల్లో పిల్లలందరికీ ఆధార్ అనుసంధానం
- కచ్చితమైన లెక్కలు తీస్తున్న విద్యాశాఖ
- నిధుల దుర్వినియోగం అడ్డుకునేందుకు చర్యలు
- 'చైల్డ్ ఇన్ఫో'లో వందశాతం నమోదుకు కృషి
- జిల్లాలో 1,727 పాఠశాలల్లో 2,57,923 విద్యార్థులు
- ఇప్పటివరకు 74.43 శాతం పూర్తి

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తోంది. కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యలో హెచ్చు తగ్గులను చూపిస్తూ నివేదికలు పంపి నిధులను స్వాహా చేస్తున్నారు. బోగస్ లెక్క తెల్చేందుకు, అక్రమాలకు తెరదించేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొస్తోంది. దీనిలో భాగంగా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫో అనే వెబ్‌సైట్లో నమోదు చేయిస్తోంది. ఈ నెల 24 లోగా అనుసంధానం పూర్తి చేయాలని ఇప్పటికే జేసీ వెంకటేశ్వర్లు పాఠశాల యాజమాన్య సమావేశంలో ఆదేశించారు.

2

భారీ వర్షం

ఆదివారం నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్లు వర్షంతో తడిసిముద్దయ్యాయి. నల్లవాగుతో పాటు కమలాపూర్, గంగాపూర్ ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు నిండాయి. వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్న రైతులు వానలు కురియడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల పంటలు దెబ్బతిన్నాయి.

▸ 6,7,16 లో



సిర్గాపూర్ మండలంలో దెబ్బతిన్న పెసర పంట

విద్యార్థుల లెక్క పక్కా

- పాఠశాలల్లో విద్యార్థులందరికీ ఆధార్ అనుసంధానం
- కచ్చితమైన లెక్కలు తీస్తున్న విద్యాశాఖ
- నిధుల దుర్వినియోగం అడ్డుకునేందుకు చర్యలు
- 'చైల్డ్ ఇన్ఫో'లో వందశాతం నమోదుకు కృషి
- జిల్లాలో 1,727 పాఠశాలల్లో 2,57,923 విద్యార్థులు



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం

సంగారెడ్డి అర్బన్ : పాఠశాలల్లో విద్యార్థుల లెక్కా పత్రానికి కచ్చితత్వమే లేకుండా పోతుంది. దీంతో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి. ఈ విధమైన చర్యలతో ప్రభుత్వం ఆశిస్తున్న ప్రయోజనం నెరవేరడం లేదు. అక్రమార్కులు అడ్డంగా ప్రభుత్వ నిధులు మేస్తుండటంతో లక్ష్యం నీరుగారుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర విద్యాశాఖ ఏకంగా విద్యార్థుల సంఖ్యలో కచ్చితత్వాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఇందుకోసం పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయాలని విద్యాశాఖ అధికారుల ఆదేశాలు రావడంతో జిల్లాలో ఈ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతంది.

74.43 శాతం పూర్తి

సంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేట్, కస్తూర్బా, గురుకులాలు అన్ని కలిపి మొత్తం 1,727 పాఠశాలలున్నాయి. వీటన్నింటిలో 2,57,923 లక్షల మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. వీరందరి వివరాలు చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో ఆధార్ నమోదు చేయాలని ఆదేశాలున్నాయి. ఇప్పటి వరకు 2,57,923 లక్షల మంది విద్యార్థుల్లో చైల్డ్ ఇన్ఫోలో నమోదైన విద్యార్థుల సంఖ్య 2,48,255 కాగా వీరిలో 1,91,963 మంది విద్యార్థుల ఆధార్ వివరాలను మాత్రమే అనుసంధానం చేశారు. అంటే 74.43 శాతం మాత్రమే ఆధార్ నమోదు పూర్తయింది. నమోదు కాని విద్యార్థుల సంఖ్య బోగస్ అయి ఉండవచ్చని లేదా యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు ఆధార్ లేదనే సాకులు చెబుతున్నట్లు ఆరోపణలున్నాయి. విద్యాశాఖ సేకరించిన వివరాల ప్రకారం ఈ లెక్కల్లో తప్పులున్నట్లు తెలుస్తుంది. అంటే పాఠశాలల్లో కొందరు విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు కొందరు ప్రధానోపాధ్యాయులు చిత్రీకరిస్తున్నారు. ఆధార్ అనుసంధానం పూర్తైన తర్వాత ఏ పాఠశాల నుంచి విద్యార్థుల సంఖ్యను పెంచి చూపారో సులువుగా తెలిసే అవకాశముంది. దొంగ లెక్కలన్నీ కొద్ది రోజుల్లోనే బట్టబయలు కానున్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో తక్కువ సంఖ్యలో విద్యార్థులుంటే ఉపాధ్యాయులను వేరే ప్రాంతానికి స్థానచలనం కల్పిస్తారని విద్యార్థుల సంఖ్యను పెంచి చూపేవారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని లెక్కలో చూపుతున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నభోజనం, వాటి బిల్లులు, దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

ప్రభుత్వ ఆశయానికి ఊపిరి

విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యాశాఖలో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. కొందరు ప్రధానోపాధ్యాయులు ఇదే అదనుగా భావించి విద్యార్థుల సంఖ్యలో హెచ్చు తగ్గులను చూపిస్తూ నివేదికలు పంపడంతో ప్రభుత్వం ఏటా నిధులను విడుదల చేస్తోంది. బోగస్ విద్యార్థుల లెక్క తెల్చేందుకు, అక్రమాలకు తెరదించేందుకు ప్రభుత్వం విద్యాశాఖలో పలు సంస్కరణలు తీసుకువస్తోంది. నిధులు దుర్వినియోగం అవుతుండటంతో అర్హులకు సంక్షేమ ఫలాలు అందకుండా పోతున్నాయి. నిధుల వ్యయం పారదర్శకంగా ఉండేందుకు 'యూడైస్ చైల్డ్ ఇన్ఫో' వెబ్‌సైట్‌లో విద్యార్థుల ఆధార్ వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది మొదలు పెట్టిన ఈ ప్రక్రియ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి ముందుకు సాగడం లేదు. విద్యార్థుల ఆధార్ అనుసంధాన ప్రక్రియతో ప్రభుత్వ ఆశయం నీరుగారకుండా అమలయ్యే అవకాశాలున్నాయి.



24లోగా పూర్తికి ఆదేశం

యూడైస్ చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్ అనుసంధానం వంద శాతం పూర్తి చేయాలని ఈనెల 19న నిర్వహించిన యాజమ్యాల సమావేశంలో జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆదేశించారు. కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 24లోగా ఆధార్ అనుసంధానం చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దుకు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని కూడా హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గడువులోగా పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు.

గడువులోగా పూర్తి చేయాలి



చైల్డ్ ఇన్ఫోలో ఆధార్ సంఖ్య నమోదును గడువులోగా పూర్తి చేయాలి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు. ఆధార్ అనుసంధానంతో విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతోపాటు నిధుల వ్యయం పారదర్శకంగా ఉంటుంది. వందశాతం నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- విజయకుమారి, డీఈవో

సెప్టెంబర్17న జాతీయ జెండా ఎగురవేయాలి

- ప్రజా, నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తాలి
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రీతమ్‌రెడ్డి

సంగారెడ్డి అర్బన్ : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించని లేదంటే తామే జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేస్తామని బీజేవైఎం జిల్లా ఇన్‌చార్జి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రీతమ్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డి టీఎన్జీవోస్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా, నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమించాలని సూచించారు. యువతను పెద్ద ఎత్తున బీజేవైఎంలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. బీజేవైఎంలో చేరికతో యువతలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. దేశంలోనే అతి పెద్ద యువజన విభాగం బీజేవైఎం అన్నారు. అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పలు తీర్మాణాలు చేశారు. ఐఐటీలో భూములు కోల్పోయిన స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు విషయంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజకీయ నాటకాలాడుతున్నారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ యువతకు సూచనలు, సలహాలు చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎం.విష్ణువర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.విజయ్‌కుమార్, పవన్, నాయకులు అనంతరావు కులకర్ణి, పి.సురేందర్, నాగరాజు, పూల సంతోష్, రాముగౌడ్, వినోద్, వీరేందర్, బండి వెంకట్,సాయిక్రిష్ణ, సూర్యకాంత్, మహేశ్, నవీన్, నాగప్రభుగౌడ్, అనిల్‌రెడ్డి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రీతమ్‌రెడ్డి

'ఖేడ్' సమగ్రాభివృద్ధికి రూ.2 వేల కోట్లు కేటాయించాలి

- అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి

నారాయణఖేడ్ : నారాయణఖేడ్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.2 వేల కోట్లను కేటాయించాలని అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన చర్చాగోష్టిలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. ఒక ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే సాగు నీటి వనరులు అవసరం అన్నారు. మంజీర నుంచి ఖేడ్ ప్రాంత సాగుభూములకు 20 టీఎంసీల నీటిని సరఫరా కేటాయించాలన్నారు. ఈ ప్రాంతంలో వలసలను నివారించడం కోసం వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. నారాయఖేడ్ నుంచి సికింద్రాబాద్‌కు రైల్వేలైన్ ఏర్పాటు చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ ప్రాంత సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నారాయణఖేడ్ 500 పడకల వైద్యశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జయరాజ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములుచిస్తీ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్, జేఏసీ నాయకుడు మూడనారాయణ, నరేందర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సాయిలు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నసారంపల్లి మల్లారెడ్డి



రహదారి పక్కన ఉన్న ఒంటే కళేబరం

జాతీయ రహదారిపై ఒంటె కళేబరం

కంది: నిత్యం వాహనాల రద్దీ ఉండే 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఐఐటీ, హైదరాబాద్ ఎదుట గుర్తు తెలియని వ్యక్తులు ఒంటే కళేబరాన్ని ఆదివారం విడిచివెళ్లారు. వాహనదారులు ఆ కళేబరం నుంచి వచ్చే దుర్వాసనకు ముక్కు మూసుకుని వెళ్తున్నారు. సుమారు నాలుగు రోజుల క్రితం ఆ ఒంటె మృతిచెందినట్లు తెలుస్తున్నది.

శతాధిక వృద్ధురాలి మృతి

అల్లాదుర్గం: అల్లాదుర్గం మండల కేంద్రంలో శనివారం రాత్రి శతాధిక వృద్ధురాలు మృతిచెందారు. గ్రామానికి చెందిన కనుకంటి పాపమ్మ(104) అనారోగ్యంతో తన నివాసంలో తదిశ్వాస విడిచారు. ఆమె ఇక లేరన్న బాధతో బంధువులు సంబంధీకులు విలపించారు.



పాపమ్మ (ఫైల్‌ఫొటో)

అంగన్‌వాడీలంటే చులకనెందుకు?

• యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

సంగారెడ్డి రూరల్: "అంగన్‌వాడీ కార్యకర్తలంటే అధికారులకు ఎందుకంత చిన్నచూపు" అని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలను ఎలాంటి కారణాలు లేకుండా అధికారులు విధుల నుంచి తొలగిస్తున్నారని, మెమోలు ఇస్తున్నారని అన్నారు. అంగాన్‌వాడీలను కాదని రేషన్ డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేయకూడదని, కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంగ, ఏసుమని, విజయ, జయమ్మ, మంజుల, సుజాత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

జహీరాబాద్: జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ దశరథ్(45) మృతి చెందినట్లు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఝరాసంగం గ్రామానికి చెందిన దశరథ్ ద్విచక్ర వాహనంపై హుగ్గెల్లి మీదుగా జీర్లపల్లి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతదేహానికి జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. దశరథ్ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావుకు సోదరుడు. కాగా దశరథ్ మృతదేహానికి ఝరాసంగంలో ఆదివారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్, ఆయా మండలాల టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



దశరథ్(ఫైల్)

సినిమాలు

పటాన్‌చెరు
ఎస్ఎస్‌వీ — జయ జానకి నాయక
రుక్మిణి — లై

రామచంద్రాపురం
సంగీత — జయ జానకి నాయక
జ్యోతి — ఫిదా

సదాశివపేట
జ్యోతి — లై
మహేశ్వరి — జయ జానకి నాయక

బొల్లారం
జ్యోతి — లై

సంగారెడ్డి
నటరాజ్ — జయ జానకి నాయక
రుక్మిణి — ఫిదా
సితార — లై

జోగిపేట
శ్రీవెంకటేశ్వర — జయ జానకి నాయక

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

• ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

పటాన్‌చెరు: స్వర్గీయ భారత ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని పటాన్‌చెరు కార్పొరేటర్ శంకర్‌యాదవ్ అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 73వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం సాంకేతిక ప్రగతి సాధించడానికి ఆనాడు రాజీవ్ తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఆకుల యాదయ్య, సామయ్య, రాజశేఖర్, మల్లేష్ యాదవ్, శ్రీను, ఆసిఫ్, పెంటయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

జిన్నారంలో

జిన్నారం: రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా జిన్నారంలో కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆదివారం పార్టీ కార్యలయం వద్ద శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, గాండ్ల శ్రీనివాస్, ఆది ఎల్లయ్య, రమేష్, ఆంజనేయులు, బ్రహ్మేందర్, భవాని రమేష్ రాజీవ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.





గుమ్మడిదల, జిన్నారంలో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గుమ్మడిదలలో

గుమ్మడిదల: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణం దేశానికి తీరని లోటని గుమ్మడిదల మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు గుమ్మడిదల మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు నాగేందర్‌గౌడ్, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మద్ది వీరారెడ్డి, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్ బాస్కర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వాసుదేవారెడ్డి, పుట్ట నర్సింగ్ రావు,పెంటారెడ్డి, జయశంకర్‌గౌడ్, నాయకులు ఆకుల అంజనేయులు, మహిపాల్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, నిఖిల్‌రెడ్డి, పడమటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

•ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం: మౌలిక వసతుల కల్పనకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మెదక్ ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రామచంద్రాపురం పట్టణంలోని బీరంగూడ కమాన్‌వద్ద సులభ్ కాంప్లెక్స్, మయూరానగర్‌లో పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు భెల్ ఎంఐజీ కాలనీలో నూతనంగా నిర్మించిన సొసైటీ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి, అవసరమైన వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వి.సింధూఆదర్శరెడ్డి, టి.అంజయ్యయాదవ్, పటాన్‌చెరు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బి.పుష్పనగేష్‌యాదవ్ పాల్గొన్నారు.

గుమ్మడిదల అభివృద్ధికి కృషి

గుమ్మడిదల: కొత్త హంగులతో గుమ్మడిదల గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు.



సులభ్ కాంప్లెక్స్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరులు

గుమ్మడిదలలో గోసుకొండ చంద్రారెడ్డి నిర్మించిన చంద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌ను మహిపాల్ రెడ్డి టీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డితో కలిసి పారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఎం.నరేందర్‌రెడ్డి, చిమ్ముల నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చిమ్ముల లలితా నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, నాయకులు బాలక్రిష్టారెడ్డి, దేవేందర్‌రెడ్డి, మందబాస్కర్‌రెడ్డి, మండల యువత విభాగం ఉపాధ్యక్షుడు పొన్నాల శ్రీనువాస్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

బొల్లారంలో కారు ఢీకొని బాలుడి మృతి



యశ్వంత్ మృతదేహం

జిన్నారం: కారు ఢీ కొని ఏడాదిన్నర వయస్సు గల బాలుడు మరణించిన ఘటన బొల్లారంలో తీవ్ర విషాదం కలిగించినది. ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పోచమ్మ బస్తీలో నివాసం ఉండే రఘుగౌడ్ కుమారుడు యశ్వంత్ కారు ఢీ కొని మరణించాడు. నివాసం వద్ద బాలుడు ఆడుకుంటుండగా అక్కడే రాము అనే డ్రైవర్ తన కారును రివర్స్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కారు ఢీ కొని గాయపడ్డాడు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మరణించాడు. ఈ మేరకు బొల్లారం పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేశారు.

గణేష్ నిమజ్జనంపై అధికారుల సమీక్ష



చెరువు కట్టపై చర్చిస్తున్న అధికారుల బృందం

రామచంద్రాపురం: ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులు ఆదివారం జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ భోజ్యరాజు, మియాపూర్ ఏసీపీ రవికుమార్, సీఐ భాస్కర్, ఎస్ఐలు రాజు, భాస్కర్, విజయ్‌కుమార్, గంగాధర్, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఈఈ మోహన్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ లక్ష్మణ్‌సింగ్, ఇరిగేషన్ అధికారులు నిమజ్జనంపై చర్చించారు. నిమజ్జనం రోడ్ మ్యాప్, కట్టపై క్రేన్ల ఏర్పాటు, కట్టపై వసతులు, ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కోరారు.

తెలంగాణ చరిత్ర, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆశన్న

సంగారెడ్డి అర్బన్: రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆదేశానుసారం సంగారెడ్డిలోని మహిళ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం బీసీ కళాశాల విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆశన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలంగాణ చరిత్ర, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, మున్ముందు పోటీ పరీక్షల్లో ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారులు గౌస్, వెంకటలక్ష్మి, కవిత, స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లు, అటెండర్లను పర్మినెంట్ చేయాలి

జోగిపేట: అందోలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని ఏళ్ళుగా పనిచేస్తున్న స్వీపర్లు, అటెండర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్నప్పటికీ, వీరికి ఉద్యోగ భద్రత అటుంచి, కనీసం నెలవారీగా కనీస వేతనాలు కూడా లేవన్నారు. అందరినీ రెగ్యులరైజ్ చేస్తామంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వం, స్వీపర్లు, అటెండర్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని మొగులయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, గౌస్, లింగం, యాదగిరి, చిన్నా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మొగులయ్య

ఘనంగా అభిషేక్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

• అభిమానులు,కార్యకర్తల మధ్య సంబురాలు • ప్రజాసేవకు జీవితం అంకితం : బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి టీ.అభిషేక్‌గౌడ్

పటాన్‌చెరు: బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అభిషేక్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు, అభిమానులు పటాన్‌చెరు పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని గ్రామాలు, పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణాల నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వచ్చారు. కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్‌కట్ చేసి పుట్టిన రోజు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిషేక్‌గౌడ్ మాట్లాడుతూ నిజమైన ప్రజాసేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులో లేదన్నారు. రాజకీయాల్లోకి యువత రావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. దేశంలోని యువత మోదీ వైపు చూస్తున్నారన్నారు. ఆయన చేతుల్లో దేశం సురక్షితంగా ఉంటుందన్న భరోసా దేశ ప్రజల్లో ఉందన్నారు. తన జీవితం మొత్తం పేద ప్రజలకు సేవ చేసేందుకు అంకితం చేస్తానని అభిషేక్ గౌడ్ అన్నారు. రాజకీయాల్లోకి వచ్చే యువత కేవలం పదవుల కోసం కాకుండా ప్రజాసేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. యువత తమలో ఉన్న శక్తియుక్తులను సమాజ పునర్నిర్మాణం కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివకుమార్, శంకర్, ప్రవీన్‌గౌడ్, ప్రవీన్‌చారి, అనిల్‌కుమార్, కిషోర్, వీరారెడ్డి, సాయి, జయకుమార్, సాయికిరణ్, కార్తీక్ పాల్గొన్నారు.

2019లో బీజేపీదే అధికారం

రామచంద్రాపురం: 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది రాష్ట్రంలో అధికారం చేపడుతుందని పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు టి.నందీశ్వర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ రామచంద్రాపురం డివిజన్ వార్డు కమిటీ సభ్యులు రేణుక రామచంద్రారావు, పెద్దరాజు సుమారు రెండు వందల మంది టీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అభిషేక్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నందీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మోదీ న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివకుమార్, శంకర్, ప్రవీణ్‌గౌడ్, ప్రవీణ్‌చారి, అనీల్ కుమార్, కిషోర్, వీరరెడ్డి, సాయి, జయ, కుమార్, సాయికిరణ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



నందీశ్వర్‌గౌడ్, అభిషేక్ సమక్షంలో బీజేపీలో చేరుతున్న టీఆర్ఎస్ నాయకులు

కళాశాల భవనం ప్రారంభమయ్యేనా?

• నిర్మాణం పూర్తైనా పట్టించుకోని అధికారులు • శిథిలావస్థకు చేరిన పాత భవనం • ఇబ్బందుల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు

సంగారెడ్డి రూరల్: పాలిటెక్నిక్ భవన నిర్మాణం పూర్తయినా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. దీంతో పాలిటెక్నిక్ విద్యార్థులకు సొంత భవనం లేక పరీక్షల సమయంలో ప్రాక్టికల్ ల్యాబ్‌లు లేక పట్టణాలకు వెళ్తూ తీవ్ర అవస్థలు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఐటీఐ వెనుక భాగంలో ఉన్న పాత భవనంలోనే చాలీ చాలని వసతులతో ఇబ్బందులు పడు తూ చదువులు కొనసాగిస్తున్నారు. కనీసం కూర్చోవడానికి బల్లలు కూడా లేక నేలపైనే కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఇక్కడ కనీ సం విద్యార్థినులకు కేటాయించిన మరుగుదొడ్లు శిథిలావస్తకు చేరుకుంటే పురుషులకు మరుగుదొడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల సమయంలో ల్యాబ్‌ల సౌకర్యాలు లేక ప్రాక్టికల్స్ చేసేందుకు పటాన్‌చెరు, హైదరాబాద్‌ల్లో ఉన్న ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు అంటున్నారు. గతంలో విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సంగా రెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామ పంచాయతీ



ఇస్మాయిల్‌ఖాన్‌పేట పరిధిలోని దాసుగడ్డ తండాలో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనం

పరిధిలోని దాసుగడ్డ తండా సమీపంలో పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించేందుకు రూ. 5.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి 2015 మేలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కళాశాలలో బోధన గదులు, ల్యాబ్‌లు, కళాశాల కార్యాలయం తదితర అవసరాల నిమిత్తం అన్ని హంగులతో మొత్తం 21 గదులను నిర్మించారు. భవనం నిర్మాణం పనులు పూర్తయినా పాలిటెక్నిక్ కళాశాల భవనం మాత్రం ఇంత వరకు ప్రారంభానికి నోచుకోవడంలేదు. పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లేందుకు దారి లేకపోవడం వల్లే ప్రారంభానికి జాప్యం జరిగినట్టు అధికారులు తెలిపారు. కానీ ప్రస్తుతం కళాశాలకు రహదారి కూడా ఏర్పడినా ఇంత వరకు ప్రారంభించ లేదు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభానికి నోచుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక దృష్టి సారించి పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేయాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల ప్రారంభోత్సవ జాప్యం పై ఆర్ఐవో కిషన్ వివరణ కోరేందుకు కార్యాలయానికి వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సంప్రదించినా ఆయన స్పందించలేదు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్‌రాజుని సంప్రదించడంతో ఆయన వివరణ ఇచ్చారు. జిల్లా అధికారులు అందుబాటులో ఉండకుండా, కనీసం ఫోన్‌లో కూడా స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం.

హాస్టల్ సౌకర్యం లేక ఇబ్బందులు



పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ పొందే సమయంలో హాస్టల్ ఉన్నదని చెప్పారు. కానీ తీరా చేరిన తరువాత హాస్టల్ లేదంటున్నారు. దీంతో ప్రైవేటు హాస్టల్‌లో డబ్బులు చెల్లించి ఉంటున్నాను. 15 రోజుల్లో కొత్త భవనంలోకి వెళ్తామని అంటున్నారే కాని నెలలు గడుస్తున్నా వెళ్లడం లేదు.

- అఫ్సర్ ఖాన్, విద్యార్థి, జహీరాబాద్

సమయానికి రాలేకపోతున్నాం



ఉదయం మియాపూర్ నుంచి బస్‌లో రావడం వల్ల ట్రాఫిక్ సమస్యతో కాలేజీకి సమయానికి రాలేకపోవడంతో టీచర్లు మందలిస్తున్నారు. ఇక్కడే హాస్టల్‌లో ఉంటే సమయానికి వెళ్లేవాడిని. పాత కళాశాల భవనం శితిలావస్థకు చేరింది. కొత్త కళాశాల భవనంను త్వరగా ప్రారంభిస్తే మా ఇబ్బందులు గట్టెక్కుతాయి.

- బి.నవీన్, విద్యార్థి, మియాపూర్

త్వరలో మంత్రి ప్రారంభిస్తారు

పాలిటెక్నిక్ కొత్త కాళాశాల భవనం పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తయ్యాయి. రోడ్డు సౌకర్యం లేనందున కొంత ఆలస్యం జరిగింది. త్వరలో విద్యాశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

- డేవిడ్ రాజు, ప్రిన్సిపాల్

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



రాజీవ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సంగారెడ్డి రూరల్: స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ పార్కులో ఆయన విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి మాథ్యూస్, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు కూన సంతోష్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌గౌడ్, నాయకులు అమీర్‌బేగ్, కుమార్, సంజీవ్‌కుమార్, నవాజ్, కసిని రాజు, అరున్ తదితరులు పాల్గొన్నారు.

18 అడుగుల ఆవు పేడ వినాయకుడు

• ఈ యేడాది సంగారెడ్డిలో ప్రత్యేక ఆకర్షణ



వైకుంఠపురంలో కాలుష్య రహితమైన ఆవుపేడతో తయారుచేస్తున్న వినాయక విగ్రహం

సంగారెడ్డి అర్బన్: పట్టణ శివారులోని వైకుంఠపురం వినాయక నవరాత్రోత్సవాలకు ముస్తాబవుతుంది. ఇందులో భాగంగా కాలుష్య రహితమైన మట్టి, ఆవుపేడతోపాటు ప్రకృతి ప్రసాదించిన పలు ముడి పదార్థాలతో కూడిన 18అడుగుల గజముఖ వదనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ యేడాది వినాయక చవితి వేడుకల్లో వైకుంఠపురం వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాడు. ఆలయ నిర్వాహకుల సమక్షంలో వేడుకలకు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.

ఫొటోగ్రాఫర్లను సన్మానించిన కూన వేణుగోపాల్



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న కూన వేణుగోపాలకృష్ణ

సంగారెడ్డి రూరల్/అర్బన్: ఉత్తమ ఫొటోగ్రాఫర్లుగా అవార్డులు పొందిన ఫొటోగ్రాఫర్లను కూన గంగమ్మ ఫౌండేషన్ అధ్వర్యంలో యువజన సం ఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ ఆదివారం సంగారెడ్డిలోని సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ చిత్రకారులు ఫొటోలను చూసి బొమ్మలు వేస్తే ఫొటోగ్రాఫర్లు వారి నైపుణ్యంతో ఆ చిత్రకారులకే బొమ్మలు వేయడం నేర్పే విధం గా ఫొటోలు తీస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగరాజు, ఫొటోగ్రాఫర్లు సత్యం, మురళీ, ఆరీఫ్, హరి, సతీష్, గిరి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పరిశ్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలి'

సంగారెడ్డిరూరల్: సదాశివపేటలోని ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ లాకౌట్‌ను వెంటనే ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ్మారెడ్డి, కే.రాజయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా లాకౌట్ ప్రకటించిందని, వెంటనే లాకౌట్‌ను ఎత్తివేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

'1న సీపీఎస్ విద్రోహదినం'

సంగారెడ్డి అర్బన్: ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సీపీఎస్‌కు వ్యతిరేకంగా విద్రోహదినంగా పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవయ్య కోరారు. సంగారెడ్డి ఐబీలో సెప్టెంబర్ 1న కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నా వాల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ నల్లబ్యాడ్జిలు ధరించి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా, ర్యాలీలో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగమేశ్వర్, సోమశేఖర్, అశోక్, రవీందర్, వరప్రసాద్, శ్రీనివాసరావు, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

వీరభద్ర స్వామి ఆలయాభివృద్ధికి కృషి

• ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని వీరభద్ర స్వామి ఆలయాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హామీ ఇచ్చారు. శ్రావణ మాస చివరి ఆదివారం సందర్భంగా సంగారెడ్డిలోని వీరభద్ర స్వామి ఆలయంలో వీరశైవ లింగాయత్ సమాజం కమిటీ ఆధ్వర్యంలో అఖండ లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయిస్తానని, ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. అనంతరం కొత్తగా ఎన్నికైన వీరశైవ లింగాయత్ సమాజం పట్టణ కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అర్చకులతో పాటు వీరశైవ లింగాయత్ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్‌ను శాలువా, పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కమిటీ అధ్యక్షుడు చీల మల్లన్న, వీరభద్ర ఆలయ కమిటీ అధ్యక్షుడు వెన్న చక్రేశ్వర్, కార్యదర్శి మాటూరి మనోహర్, గౌరవ అధ్యక్షుడు గిరిజానాథం, మరెల్లి అడివప్ప, పట్లోళ్ల శివరాజ్, శ్రీనివాస్, సంగమేశ్వర్, మల్సెట్టి బస్వరాజ్, వీరన్న పాటిల్, గోవురాజు, వీరన్న, శ్రీనివాస్, వైద్యనాథ్, ప్రభులింగం, రాజు, శరణప్ప, శేఖర్, ఈశ్వర్, బాణాల శ్రీకాంత్, బగిలి సంగమేశ్వర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

తండాలను పంచాయతీలుగా మార్చింది బీజేపీయే

• మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య

కొండాపూర్: 500కు పైగా జనాభా కలిగిన తండాలను, ఆవాస గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని మాజీ ప్రధాని వాజ్‌పేయి ఆలోచనతో ప్రస్తుత ప్రధాని నరేంద్రమోదీ తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించారని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. మండల పరిధిలోని సీతారాంకుంటలో గిరిజన మోర్చా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం 500 జనాభా కలిగిన గ్రామాలను కూడా పంచాయతీలుగా గుర్తించాలని టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మల్లేశం, గిరిజన మోర్చా అధ్యక్షుడు నెహ్రూ, ఉపాధ్యక్షుడు శివాజీ, జిల్లా నాయకుడు శ్రీనివాస్, సికిందర్, నరేశ్ కుమార్ పాల్గొన్నారు.

భారీ వర్షంతో రైతన్నల్లో ఆనందం


కల్హేర్ శివారులో నీట మునిగిన వరి పంట


నిండుకుండలా కల్హేర్‌లోని కాముని చెరువు


కంగ్టి-వాసర్ మధ్యన కొట్టుకు పోయిన రాంతీర్థ్ డైవర్షన్ (బ్రిడ్జి)

కంగ్టి : మండల కేంద్రమైన కంగ్టితో పాటు ఆయా గ్రామాల్లో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు భారీ వర్షం కురిసింది. ఖరీఫ్ ఆరంభమైన తర్వాత మండలంలో ఇదే అత్యధిక వర్షం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షం లేక ఎండుముఖం పడుతున్న సోయా, మినుము, పత్తి, మొక్కజొన్న, పంటలకు జీవం పోసినట్టైంది. మండలంలో 108.4 మి.మీల వర్షపాతం నమోదైంది. వర్షంతో చెరువులు, కుంటల్లోకి సైతం కాస్త నీరు వచ్చి చేరింది. కాగా మండలంలోని దామర్‌గిద్ద కాకివాగు ప్రాజెక్టులోకి సైతం పుష్కలంగా వరదనీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు అలుగుపారుతుంది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చెరువుల్లోకి భారీగా వరద నీరు

కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురియడంతో రైతులు ఆనందంలో మునిగారు. శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఒక్క రోజే 15.22 సెం.మీ వర్షపాతం నమోదు కావడం గమనార్హం. వర్షకాలం ప్రారంభం అయినప్పటి నుంచి ఇంత పెద్ద వర్షం కురియ లేదు. శనివారం కురిసిన భారీ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ వరినాట్లు వేయడం మరింత పెంచారు. భారీ వర్షంతో కల్హేర్‌లోని కాముని చెరువులోకి భారీగా నీరు చేరింది. మండల పరిధిలోని అన్ని చెరువుల్లోకి కూడా భారీ స్థాయిలో నీటి మట్టం పెరిగింది. బోరుబావుల వద్ద వేసిన వరి పొలాలు, పెసర, పత్తి పంటల్లో నీరు నిల్వ కావడంతో కొంత మేరకు నష్టం జరిగింది. కొన్ని గ్రామాల్లో పాక్షికంగా ఇళ్లు కూలాయి. కల్హేర్ సమీపంలోని మహారాజు వాగు వద్ద నల్లవాగు , కాకివాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మార్డిలోని బొగ్గుల కుంట అలుగుపై నుంచి పొంగి ప్రవహించింది. బీబీపేట, మార్డి పెద్ద చెరువుల్లోకే కూడా భారీ స్థాయిలో నీరు చేరింది.

వర్షం కురిస్తే ఎక్కడి వారు అక్కడే

సిర్గాపూర్ : అందమైన రోడ్లు నిర్మించుడేమోగాని ఉన్నరోడ్లు ఊడ్చేస్తున్నారు. మండలంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని దీంతో రోడ్లపై ప్రయాణమంటే నరకం అవుతుందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మనూరులో భారీ వర్షం

మనూరు: ఆదివారం మనూరు, నాగల్‌గిద్ద మండలాల్లో భారీ వర్షం కురిసింది. రెండు మండలాల్లో 96.4 మి.మీ వర్షం కురిసినట్లు తహసీల్దార్ వసంత్‌కుమార్ తెలిపారు. భారీ వర్షం కురియడంతో కమలాపూర్ చెరువులోకి వరదనీరు చేరడంతో అలుగు పారుతుంది. ఇదిలా ఉండగా మంజీరా నదిలోకి భారీ వరద నీరు చేరుతుంది.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

• డీఎస్పీ యాదగిరి రాజు

నారాయణఖేడ్ : పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని డీఎస్పీ యాదగిరి రాజు కోరారు. ఆదివారం నారాయణఖేడ్‌లోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో వినాయక చవితి, బక్రీద్ పండుగులను పురస్కరించుకోని శాంతి సమావేశాన్ని నిర్వహించారు. వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు ముందుగానే అనుమతులు పొందాలన్నారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు కూడా అనుమతి పొంది ఏర్పాటు చేసుకోవాలని ఆయా మండలాల నిర్వాహకులు కచ్చితంగా అప్రమత్తతో ఉండాలన్నారు. మైకులను కూడా ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ యాదగిరి రాజు

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా కూడా జాగ్రత్తలు పాటించాలని శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలన్నారు. డీజే సౌండ్‌కు అనుమతి లేదన్నారు. వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తతతో ఉండడంతో పాటు అసాంఘిక శక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైన అనుమానాస్పద వ్యక్తులు మండపాల వద్ద తచ్చాడుతుంటే తమకు సమాచారం అందించాలన్నారు. నిబంధనల మేరకే ఉత్సవాలను నిర్వహించుకొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సైదా, ఎస్ఐలు నరేందర్, సందీప్, ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, మాజీ సర్పంచ్ ముత్యాల కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాసిత్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు తాహేర్ అలీ, ఎంపీటీసీ ముజమ్మిల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటేశం, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు బజరంగ్‌దళ్, బీజేవైఎం నాయకులు సాయిరాం, ట్రాన్స్‌కో ఏఈ హుస్సేని, ఈవో మిస్కిన్ ఉన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

నారాయణఖేడ్: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నారాయణఖేడ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ శాస్త్రసాంకేతిక రంగాలలో దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లాలని కలలు కన్నాడన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.అఖిల భారత స్థాయిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హమ్‌ఏహి రాజీవ్ కార్యక్రమాన్ని ఆయన వర్ధంతి రోజు నుంచి జయంతి రోజు వరకు


రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి తదితరులు

దేశ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్, ఎంపీటీసీ పండరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, మాజీ ఆత్మచైర్మన్ చీనూరి భాస్కర్, శంకర్ ముదిరాజ్, నరేశ్‌యాదవ్, న్యాయవాది సంగన్న, గంగారెడ్డి, కాశీనాథ్ సేట్, రాజుసేట్, రాంరెడ్డి, దుర్గయ్య, పాల్గొన్నారు.

నగేష్ షెట్కార్ ఆధ్వర్యంలో

రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా ప్రణాళిక మండలి సభ్యులు నగేష్ షెట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి పలువురు నివాళులర్పించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి శంకరయ్య స్వామి, మండల కోఆప్షన్ సభ్యులు తాహేర్ అలీ, ఎస్సీసెల్ అధ్యక్షులు హన్మంతు ఉన్నారు.

కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డు

కల్హేర్: శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నీరు పొంగి ప్రవహించడంతో నూతనంగా కల్హేర్ - మాసాన్‌పల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకు పోయింది. ఫలితంగా 15 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఆదివారం తీవ్ర ఇబ్బందులు కలిగాయి. మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు 161వ జాతీయ రహదారితో సంబంధాలు తెగి పోవడంతో అటు, ఇటు కలిపి 15 గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. నూతనంగా నిర్మిస్తున్న ఈ వంతెనతో పాటు కల్హేర్ సమీపంలోని నీలం వాగు వద్ద నిర్మిస్తున్న వంతెన డైవర్షన్ రోడ్డుపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచి పోగా నీరు తగ్గిన అనంతరం రాకపోకలు కొనసాగాయి.

స్నేహభావంతో నవరాత్రులు నిర్వహించాలి

కల్హేర్ : వినాయక నవరాత్రులు ప్రజలందరూ స్నేహభావంతో జరుపుకోవాలని కల్హేర్ ఎస్ఐ ఏడుకొండలు కోరారు. ఆదివారం కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పీఎస్ కమిటీ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. వినాయక మండపాల నిర్వాహకులు తాము సూచించిన నిబంధనల ప్రకారం నడుచు కోవాలని సూచించారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నవరాత్రి ఉత్సవాలకు అన్ని మతాలు , కులాల వారు సహకరించి విజయవంతం చేయడానికి కృషి చేసి తమతో సహకరించాలని ఎస్ఐ కోరారు. కాంగ్రెస్ అధ్యక్షుడు పోచయ్య, టీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, నర్సింహాగౌడ్, బాలయ్య, టీడీపీ నాయకుడు బేతయ్య, మోతి పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు తరలిన 'ఖేడ్' సగరులు

నారాయణఖేడ్ : సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అందించిన ప్రతిభాపురస్కారాల కార్యక్రమంలో పాల్గొనడానికి నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి సగరులు వెళ్లారు. ప్రతిభా వంతులైన విద్యార్థులకు సంఘం తరపున పురస్కారాలు అందజేయనుండడంతో నాయకులు అంజయ్య సాగర్, సాయిలు, నారాయణ,పండరి, శంకర్ శ్రీనివాస్, భూమయ్య,నర్సింలు, మల్లేష్, ఆడివయ్య, లక్ష్మయ్య, యాదగిరి, అంజయ్య వెళ్లారు.

బీజేపీలో చేరిన నగేష్‌యాదవ్

నారాయణఖేడ్ : రైతు సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నగేష్‌యాదవ్ కేంద్ర మంత్రి హన్స్‌రాజ్‌గంగారాం ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ మేరకు నగేష్‌యాదవ్‌కు కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. వెంకటేశం, దొండిరావు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

సిర్గాపూర్ : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కడ్పల్ గ్రామంలో మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఐదుగురి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రామచారి, ఎంపీటీసీ పరమేశ్వర్, మాజీ ఎంపీటీసీ , వార్డు సభ్యులు నాయకులు రామిరెడ్డి పాల్గొన్నారు.

సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం

• నాయీబ్రాహ్మణ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్

నారాయణఖేడ్ : సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని నాయీబ్రాహ్మణ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్‌లు అన్నారు. ఆదివారం నారాయణఖేడ్‌లో నిర్వహించిన నాయీబ్రాహ్మణుల అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించిందన్నారు. జిల్లా అధ్యక్షుడు మారేపల్లి నర్సింలు, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నబాబు, పట్టణ నాయకులు సత్యనారాయణ, శంకర్, మారుతి, సత్యం, నరేందర్, శ్రీనివాస్, రవీందర్, లక్ష్మీకాంత్, సాయిలు, దశరత్, సురేష్ పాల్గొన్నారు. కాగా నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సంఘం నాయకులుగా ఎంపికైన వారికి రాష్ట్ర నాయకులు నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

ఐదో రోజుకు చేరిన డాక్ సేవకుల సమ్మె

నారాయణఖేడ్ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత డాక్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు డాక్ సేవకులు నిర్వహిస్తున్న సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెలో శిరోమణి, నాగయ్య, అశోక్, హన్మారెడ్డి, దత్తాత్రి, పాండురంగం, గంగారాం, అశోక్, మాణిక్యప్ప, హరిసింగ్, విజయ్‌కుమార్, మశ్చందర్ పాల్గొన్నారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినిమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక

కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు పై హర్షం

కోహీర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యవసాయ రంగంలో ప్రతిష్ఠాత్మకమైన అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గర్వకారణమని మండలానికి చెందిన ఆయా గ్రామాల రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని కవేలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. భారత వ్యవసాయ ఆహార మండలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ గుర్తింపునివ్వడం ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతులకు వ్యవసాయ రంగంలో చొరవ చూపిస్తున్న ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవేలి గ్రామ సర్పంచ్ మొగులయ్య, రైతులు సంగమేశ్వర్‌పాటిల్, రఫీక్, సమీయొద్దీన్, యాదవరెడ్డి, నజీరొద్దీన్ పాల్గొన్నారు.

బడంపేటలో అంబేద్కర్ జెండావిష్కరణ

కోహీర్: మండల పరిధిలోని బడంపేట గ్రామంలో ఆదివారం అంబేద్కర్ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దళిత యువకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయన అడుగుజాడల్లో యువత నడుచుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలను వైభవంగా జరుపుకునే విధంగా యువకులు ముందుండాలన్నారు. జెండావిష్కరణ జరిగిన స్థలంలో త్వరలోనే కమ్యూనిటీ హాల్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడిగా మురళీకృష్ణగౌడ్

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణగౌడ్‌ను నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎండీ ఫరీదొద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. హోదాలు పొందితే సరిపోదని, పార్టీలో బాధ్యతగా పని చేయాలన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషి అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు, కౌన్సిలర్లు నామరవికిరణ్‌గుప్త, మోతీరాం, యూనుస్, రాములునేత, అబ్దుల్లా, నాయకులు బండిమోహన్, తంజీం, సతీష్, యాకుబ్ పాల్గొన్నారు.

మహాలింగ సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక భజనలు

కోహీర్: మండల పరిధిలోని కవేలి చౌరస్తా వద్ద గల మహాలింగ సంగమేశ్వర ఆలయంలో ఆదివారం మాసశివరాత్రిని పురస్కరించుకుని భక్తులు భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భజన కార్యక్రమాన్ని సాయంత్రం వరకు నిర్వహించారు. కొత్తూర్(కె) గ్రామం నుంచి పలువురు భక్తులు పాదయాత్రగా స్వామివారి ఆలయానికి వచ్చి భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భజన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ మొగులయ్య, భక్తులు పాల్గొన్నారు.

ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జహీరాబాద్: ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని సెప్టెంబర్ 4వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 12శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి పోరాటం చేయకుండా టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా రిజర్వేషన్ల కోసం కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా మియా, ముజాయత్, ఎండీ హర్షత్, ఎండీ ఫయిం, సలీమొద్దీన్, వసీమొద్దీన్, మిస్‌బా, ఇమ్రాన్, మొహ్మద్ పాల్గొన్నారు.

చినుకులకే చిత్తడిగా మారిన కాలనీలు

రాయికోడ్: గత రెండు రోజులుగా కురుస్తున్న చెదురుముదురు వర్షాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పలు కాలనీలు చిత్తడిగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండలంలోని పీపడ్‌పల్లి, పాంపాడ్, హస్నాబాద్, అల్లాపూర్ తదితర గ్రామాలలోని కాలనీలకు సీసీరోడ్లు, మెటల్ రోడ్లు లేకపోవడంతో కాలనీలకు వెళ్లే రోడ్లన్నీ బురదమయంగా మారాయి. డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపునీరంతా రోడ్లపై ప్రవహించడంతో రోడ్లన్నీ బురదగా మారుతున్నాయి. గ్రామాలలోని కాలనీలకు వెళ్లే రోడ్లకు బీటీ, సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నాణ్యత లేని రాజనెల్లి రోడ్డు

- నిర్మించిన కొన్ని నెలల్లోనే ధ్వంసం
- పట్టించుకోని అధికారులు

కోహీర్: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా రహదారులు ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ రోడ్లను అభివృద్ధిపర్చేందుకు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న లక్ష్యంతో ప్రతి పల్లెకు తారు రోడ్లను వేస్తున్నారు. అయితే అధికారుల అవినీతి, కాంట్రాక్టర్ల కక్కుర్తి వల్ల రోడ్లు వేసిన కొన్ని నెలలకే పాడవుతున్నాయి. ఇందుకు నిదర్శనం మండల కేంద్రమైన కోహీర్ రైల్వేగేటు సమీప ప్రాంతం నుంచి రాజనెల్లి, గురుజువాడ, మద్రి గ్రామాల మీదుగా నిర్మించిన రోడ్డు కొన్ని నెలలకే పగుళ్లు ఏర్పడి రోడ్డు అధ్వాన్నంగా తయారవుతుంది. గత వేసవి కాలంలో 98లక్షల రూపాయలతో 9కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డుకు బీటీ చేశారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం మూలంగా రోడ్డుపై పగుళ్లు ఏర్పడుతున్నాయి. రోడ్డు నిర్మించే సమయంలో గ్రామస్థులు నాణ్యత పాటించాలని పదే పదే కాంట్రాక్టర్, అధికారులకు కోరినప్పటికీ రోడ్డు నిర్మాణంలో ఏమాత్రం నాణ్యత పాటించలేదు. అందువల్లే రోడ్డు వేసిన కొన్ని రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామస్థులు ఆరోపించారు. ఇదిలా ఉంటే రాజనెల్లి, గురుజువాడ, మద్రి గ్రామాల సమీపంలో రోడ్డు నిర్మాణం చేయకుండానే వదిలివేశారు. దీని వల్ల కూడా ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పగుళ్లు ఏర్పడి అధ్వానంగా తయారైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.


రోడ్డుపై ఏర్పడిన పగుళ్లు

రోడ్డును బాగు చేయాలి

-సుకుమార్, రాజనెల్లి



వేసిన కొన్ని నెలలకే పాడైన తారు రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలి. లేని ఎడల రోడ్డు పూర్తిగా పాడయ్యే ప్రమాదం ఉంది. నాణ్యత లేని కారణంగానే రోడ్డు పూర్తిగా పాడవుతుంది. రోడ్డు నిర్మాణం చేసే సమయంలో అధికారులు నాణ్యతను పరిశీలించకపోవడం వల్లే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణం చేయడం వల్లే కొన్ని నెలలకే రోడ్డుకు పగుళ్లు ఏర్పడుతున్నాయి.

వర్షంతో రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం

జహీరాబాద్: జహీరాబాద్ డివిజన్‌లోని ఝరాసంగం, కోహీర్, న్యాల్‌కల్, రాయికోడ్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాలతో పాటు జహీరాబాద్ పట్టణంలో గత రెండు రోజులుగా చెదురుముదురుగా వర్షాలు కురుస్తున్నాయి. జూలై మాసంలో సరైన వర్షాలు లేని కారణంగా పంటలన్నీ వాడుముఖం పట్టాయి. ఆగస్టు మొదటి వారం నుంచి ఓ మోస్తారు వర్షాలు కురుస్తుండడం వల్ల రైతులు ఆనందపడుతున్నారు. ఆయా గ్రామాల్లో రైతులు ఎక్కువ మొత్తంలో పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, పెసర, మినుము తదితర పంటలను వేశారు. ఈ పంటలకు చెదురుముదురుగా కురుస్తున్న వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ వర్షాలకు పట్టణంలోని బ్లాక్ రోడ్డుతో పాటు ఆయా కాలనీల్లోని అంతర్గత రోడ్లపై వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జహీరాబాద్‌లో 34.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.


రోడ్డుపై నిలిచిన వర్షపునీరు


పంట పొలంలో నిలిచిన వర్షపు నీరు

కోహీర్‌లో

మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన వర్షాధారణ పంటలకు ఈ వర్షాలు జీవం పోసినట్లయింది. మండలంలోని ఆయా గ్రామాల రైతులు తమతమ పొలాల్లో ఎరువులు వేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. కురుస్తున్న వర్షాలు అన్ని పంటలకు ఎంతో మేలు చేసిందని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలోని పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచింది. కోహీర్ మండలంలో 24.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో శ్రీనివాస్ తెలిపారు.

ఝరాసంగంలో

మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజుల నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులు కురిశాయి. చిరుజల్లులు కురవడం వల్ల సాగు చేసిన పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

న్యాల్‌కల్‌లో

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజుల నుంచి చెదురుముదురుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలు పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాయికోడ్‌లో

మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజులుగా చిరుజల్లుల వర్షం కురుస్తుంది. ఈ వర్షాలు పంటలకు ఎంతో మేలు చేస్తాయని రైతులు పేర్కొంటున్నారు. రాయికోడ్ మండలంలో 40.3మిల్లీమీటర్ వర్షంపాతం నమోదైంది.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంత్యుత్సవాలు

జహీరాబాద్: భారతదేశ దివంగత ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశానికి సాంకేతిక రంగాన్ని పరిచయం చేయడంతో పాటు పల్లెలను అభివృద్ధిపర్చడంలో రాజీవ్‌గాంధీ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం ర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్‌సుభాష్, కౌన్సిలర్లు జహంగీర్, శేఖర్, మీడియా ఇంచార్జి మాజిద్, యువజన కాంగ్రెస్ నాయకులు జాఫర్, డాక్టర్ చంద్రశేఖర్, నర్సింహారెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▶ ....
2. NGKI ▶ ....
3. DMBU ▶ ....
4. MEUT ▶ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▶ ....
2. తణంక్ష ▶ ....
3. త్తిడిఒ ▶ ....
4. సంవికా ▶ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి





నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN SPP MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INIARA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య

70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య

35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR 11.05,4.20,7.30,10.45
INOX ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Big Cinemas అమీర్‌పేట్ - 4.20,10.20
Big Cinemas శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00



సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

కార్మిక సంక్షేమాన్ని

ప్రభుత్వాలు విస్మరించాయి

- శ్రామిక హక్కుల కోసం ఐక్య పోరాటాలు
- కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

సంగారెడ్డి రూరల్: పెట్టుబడిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తూ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విమర్శించారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. 52 సంస్థల జీవోల కాలపరిమితి ముగిసినా వాటిని సవరించకుండా కాలయాపనన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి కనీస వేతనాలు రూ.18వేలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఐక్య పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 19న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాములు కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు మల్లేశం, సాయిలు, బాగారెడ్డి, ప్రసన్న, మొహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దయానంద్, అశోక్, బాల్‌రాజ్, చంద్రయ్య పాల్గొన్నారు.

నల్లవాగుకు జలకళ

ప్రాజెక్టులోకి భారీగా చేరుతున్న వరదనీరు • పూర్తిస్థాయి నీటిమట్టం 1493 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం 1491 అడుగులు • రైతుల హర్షం





సిర్గాపూర్ : జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టు నల్లవాగు జలకళను సంతరించుకున్నది. శనివారం, ఆదివారం కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరతుండడంతో నిండుకుండలా కనిపిస్తోంది. ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం 1493 అడుగులు కాగా ప్రస్తుతం 1491 అడుగులకు చేరింది. ఇప్పటికే వరి సాగు చేస్తున్న రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇటివలే కుడి, ఎడమ, ఎమర్జెన్సీ కాలువలకు మరమ్మతులు పూర్తి చేయడంతో ఖరీఫ్‌లో పంటలు వేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కల్హేర్ సమీపంలోని మహారాజు వాగు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నల్లవాగు, కాకివాగు సంగమం

నిండుకుండను తలపిస్తున్న నల్లవాగు ప్రాజెక్టు

భారీ వర్షం

నీటి మునిగిన పంటలు పొంగిపొర్లిన • గంగాపూర్ ప్రాజెక్టు
నారాయణఖేడ్‌లో 13.4 సెం.మీ.ల వర్షపాతం నమోదు



అలుగు పారుతున్న గంగాపూర్ ప్రాజెక్టు

నారాయణఖేడ్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఆదివారం 13.4 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఆగస్టు ప్రారంభం నుంచి వర్షాలు అంతంతమాత్రంగానే కురిసినప్పటికీ శనివారం సాయంత్రం నుంచి ఆదివారం వరకు భారీ వర్షం కురిసింది. నియోజకవర్గంలో ఉన్న ఏకైక మధ్యతరహా సాగు నీటి ప్రాజెక్టు నల్లవాగులోకి వరద నీరు భారీగా చేరుతుంది. మనూరు మండలం కమలాపూర్ ప్రాజెక్టు కూడా అలుగు పారుతుంది. నారాయణఖేడ్ మండలం గంగాపూర్ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తుంది. ఈ ప్రాజెక్టు కింద గంగాపూర్, ర్యాకల్ గ్రామాలకు సంబంధించి 180 ఎకరాలకు సాగునీరు అందతుంది. భారీ వర్షం వల్ల నిజాంపేట - బీదర్ 50 నెంబరు జాతీయ రహదారి భారీగా దెబ్బతింది. నర్సాపూర్ మూడుగుంటల్ సమీపంలో వర్షం తాకిడికి రోడ్డు కోతకు గురి కావడమే కాకుండా ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. కంగ్టిలో 10.84 సెం.మీ.లు, మనూరులో 9.64 సెం.మీ., కల్హేర్‌లో 15.22 సెం.మీ వర్షం నమోదైంది.

పెసర పంటకు వర్షం దెబ్బ

సిర్గాపూర్ : వర్షం ధాటికి ఖరీఫ్ ప్రారంభంలో వేసిన పెసర దెబ్బతిన్నది మండలంలోని వాసర్, వంగ్దాల్, పొట్‌పల్లి, నాగన్‌పల్లి, గరిడేగాం తదితర గ్రామాల్లో 1840 హెక్టార్లలో పెసర, మినుము, అధికంగా సాగు చేశారు. పంట ఎదిగి కోత దశకు వచ్చాయి. వర్షాలు లేక కాస్తోకూస్తో కాసిన పెసర పంట దెబ్బతిన్నది.





వర్షంలో పెసర పంట తీస్తున్న రైతులు, నారాయణఖేడ్‌లో పొలాల్లో చేరిన నీరు

డేంజర్ దారులు

కొండాపూర్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్, మైతాప్‌ఖాన్‌గూడ రహదారి దుస్థితి ఇది. ఎక్కడ చూసిన గుంతలు, తారు చెడిపోయి ఛిద్రమైపోయింది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ప్రయాణించడానికి వాహనదారులు నరకం చూస్తున్నారు. పది గ్రామాల నుంచ విద్యార్థులు, ప్రజలు రోజూ ఈ రహదారిపై ప్రయాణించక తప్పదు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకుస్తుందోనని భయం భయంగా ప్రయాణిస్తున్నారు.







మల్కాపూర్, మైతాప్‌ఖాన్‌గూడ రహదారి దుస్థితి





పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన పనులు, రోడ్డు కొట్టుకుపోవడంతో ఇబ్బంది పడుతున్న వాహనదారుడు

ఎత్తు తగ్గింది

• ఇంజనీర్ల తప్పిదంతో నిలిచిన నక్కవాగు బ్రిడ్జి పనులు
• అంచనా పెరగడంతో నిధుల కొరత • చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు

పటాన్‌చెరు : ప్రాథమికంగా ఇంజనీర్లు చేసిన తప్పిదంతో బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వ ఇంజనీర్లు శ్రద్ధ పెట్టకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతోంది. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, బచ్చుగూడెం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న నక్కవాగుపై కోటిన్నర నాబార్డు నిధులతో నిర్మించ తలపెట్టిన భారీ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం నిలిచిపోయింది. నిర్మాణ పనులు ప్రారంభమై ఏడాది దాటినా ముందుకు సాగడం లేదు. అందుకు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్న కారణాలు వింతగా ఉన్నాయి. పనులు పారంభమైన నెలల వ్యవధిలోనే అంచనా వ్యయం భారీగా పెరిగిపోయింది. సుమారు రూ.1.50 కోట్ల వ్యయం అవుతుందని ముందుగా పీఆర్ ఇంజనీర్లు అంచనా వేశారు. వాగులో పిల్లర్లు వేయగానే కోటిన్నర నిధులు హరించుకుపోయాయి. ఇంజనీర్ల అంచనాకు జరుగుతున్న పనులకు ఎక్కడా పొంతన కుదరలేదు. సదరు కాంట్రాక్టర్ సైతం చేసేది లేక మధ్యలోనే పనులను నిలిపివేశారు. నక్కవాగుపై బ్రిడ్జిని పూర్తిచేయడం వల్ల అనేక గ్రామాలకు బచ్చుగూడెం, చిట్కుల్ మీదుగా ఇస్నాపూర్ జాతీయ రహదారికి రోడ్డు సౌకర్యం ఏర్పడుతుంది. సంగారెడ్డి వైపు వెళ్లే వారు చుట్టూ పటాన్‌చెరు మీదుగా ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా ప్రయాణం చేసే అవకాశం ఏర్పడుతుంది.

బ్రిడ్జి డిజైన్ సైతం పలు విమర్శలకు గురవుతోంది. ఉధృతంగా ప్రవహించే నక్కవాగు సామర్థ్యానికి తగ్గట్టుగా బ్రిడ్జి నిర్మాణం జరగలేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వాగులో వేసిన పిల్లర్లు ఎత్తు మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద ఉధృతికి పిల్లర్లు మునిగిపోయాయి. మహా అంటే ప్రస్తుతం వేసిన పిల్లర్లపై మరో మూడు ఫీట్ల ఎత్తులో సిమెంట్ స్లాబ్ ప్లేట్‌లను వేస్తారు.

భారీ వరదలు వస్తే బ్రిడ్జి అడ్డుగోడను తాకుతూ నీరు ప్రవహిస్తుంది. దీంతో బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహించే అవకాశాలు లేకపోలేదు. అదే నక్కవాగుపై జాతీయ రహదారిపై నిర్మించిన బ్రిడ్జి పిల్లర్ల ఎత్తుకు ప్రస్తుతం చిట్కుల్ శివారులో నిర్మిస్తున్న బ్రిడ్జి పిల్లర్ల ఎత్తుకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. పైగా మధ్యలో చిట్కుల్ శివారులో శేరిలింగంపల్లి, ఇసుకబావి మీదుగా పటాన్‌చెరు నుంచి డ్రైనేజీ నీటితో ఉధృతంగా వచ్చే చిన్నవాగు సైతం నక్కవాగులో కలుస్తుంది. దీంతో మరింత వరద ముప్పు ఏర్పడుతుంది. పంచాయితీ రాజ్ ఇంజనీర్లు డిజైన్‌లో తప్పులు చేశారన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి జరిగిన తప్పిదాలను సవరించి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కస్తూర్బాలో ఆదివారమూ..

పప్పన్నమే



చేర్యాల కస్తూర్బా పాఠశాల

- చేర్యాల కస్తూర్బా పాఠశాలలో సక్రమంగా అమలుకాని మెనూ
- మూడువారాలుగా ఆదివారం రోజు చికెన్ కరువు
- స్థానికంగా అందుబాటులో ఉండని పాఠశాల ప్రత్యేకాధికారి
- భోజన నిర్వహణతో పాటు కాస్మోటిక్ చార్జీలచెల్లింపులో అవకతవకలు
- సమయపాలనలోనూ నిర్లక్ష్యం... ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు
- విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

చేర్యాల : చేర్యాల మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదు. నిబంధనల మేరకు ఏరోజు నిర్దేశించిన భోజనాన్ని ఆ రోజు అందించాల్సి ఉన్నా పాఠశాల నిర్వహకులు విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రతీ ఆదివారం చికెన్, బిర్యానీ భోజనం విద్యార్థులకు అందించాల్సి ఉంది. కానీ మూడు వారాలుగా విద్యార్థులకు వీటిని అందించడం లేదు. ఈ మేరకు ఆదివారం కేవలం క్యాబేజీ కూర, చారు, అన్నం మాత్రమే విద్యార్థులకు పెట్టారు. ఇక పాఠశాల ప్రత్యేకాధికారి సల్మా స్థానికంగా అందుబాటులో ఉండాల్సి ఉన్నా, తాపీగా ఉదయం 11 గంటలకు హాజరవుతున్నారనే విమర్శలున్నాయి. పాఠశాల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్నా రనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం మినహా ఇతర రోజుల్లోనూ రెండురోజులు విధిగా నైట్‌డ్యూటీ విధులు నిర్వర్తించాల్సి ఉండగా, కేవలం నాలుగు రోజులు మాత్రమే హాజరవుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా ఉండని కారణంగా ఆమె గైర్హాజరీలోనే రోజూ ఉదయం విద్యార్థులు ప్రార్థన కొనసాగిస్తున్నారు. పాఠశాల ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ప్రార్థన సమయానికి ఆమె హాజరైన రోజులు వేళ్లమీద లెక్కపెట్టవచ్చని కొందరు పేర్కొంటున్నారు. ప్రతీ ఆదివారం 100మంది విద్యార్థులకు 10కిలోల చొప్పున చికెన్ తీసుకురావాల్సి ఉన్నా కోతపెట్టి సవరిస్తూ కడుపు కొడుతున్నారు. మూడువారాలుగా పప్పుచారుకే పరిమితం చేయడం చర్చనీయాశంగా మారింది. విద్యార్థులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.100 చొప్పున అందించే కాస్మోటిక్ చార్జీల్లోనూ ఒకనెల డబ్బులు ఇవ్వకుండా చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పాఠశాలను సక్రమంగా నిర్వర్తించాల్సిన ప్రత్యేకాధికారే విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో సిబ్బంది పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థమవుతోంది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సిబ్బందికి ఆమె మధ్య మనస్పర్థలు రావడంతో గతేడాది పరీక్ష ఫలితాలు కూడా సరిగ్గా రాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆమె ఆధ్వర్యంలోనే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ సెలవు తీసుకోకుండానే గైర్హాజరయ్యారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో కూడా కక్కుర్తికి పాల్పడటంతో పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలాఉండగా గతంలో పాఠశాల నిర్వహకుల నిర్లక్ష్యం వలన పలువురు విద్యార్థునులు అస్వస్థతకు గురవ డం దుమారం రేపింది. మరో విద్యార్థిని తేలుకాటుకు గురైనా స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో సిద్దిపేటకు తరలించారు.

పాఠశాలను పరిశీలించిన సీఆర్పీ

ఆదివారం స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలు చికెన్‌కు నోచుకోలేదు. ఈ విషయం పై పాఠశాల ప్రత్యేకాధికారి సల్మాను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో వివరణ కోరగా రేపు పాఠశాలకు వచ్చి సమాధానం చెబుతానని పేర్కొనడం గమనార్హం. ఇదే విషయాన్ని ఎంఈవో రాములుకు తెలపడంతో మహిళా సీఆర్పీని పాఠశాల పరిశీలనకు పంపించారు. విద్యారులు భోజనంలో చికెన్ బదులుగా క్యాబేజీ కూర, చారు తినడాన్ని ఆమె పరిశీలించారు. ఈ విషయాన్ని ఎంఈవో రాములుకు ఆమె తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల నిర్వహణ తీరుతో పాటు భోజన అమలులో నెలకొన్న అవకతవకలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాయకుడు పాటిస్తే జనం ఆచరిస్తారు. ఇది నిత్య సత్యం. అందుకు హరీశ్‌రావే నిలువెత్తు సాక్ష్యం. అందుకే ఆయన ఆచరిస్తాడు.. ప్రజలు పాటిస్తారు. జనం నాడిని పట్టుకున్న మంత్రి హరీశ్‌రావు హరితహారంలో కొత్త ఒరవడి సృష్టించాడు. పుట్టిన రోజైనా.. సంస్మరణ సభ అయినా ఒక మొక్క నాటండి అని సందేశమిస్తూ ఉంటాడు. దాన్ని మొదట ఆయనే చేసి చూపించాడు. ఇక జనంతో పాటు ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఆ బాటలోనే వెళ్తున్నారు. సందర్భం వస్తే మొక్క నాటేస్తున్నారు. అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మంత్రి ఆశయాన్ని సాధిస్తున్నారు. ప్రతి ప్రాంతంలో పచ్చదనంపరుచుకునేలా పాటుపడుతున్నారు.



ఆదర్శం: తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటుతున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)



'మొక్క'వోని దీక్ష..

వనమే ప్రతిచోట

- హరితహారంలో కొత్త ఒరవడి
- జనంలో స్ఫూర్తిని నింపిన మంత్రి హరీశ్‌రావు
- జన్మదినాలను పురస్కరించుకుని మొక్కలు నాటుతున్న ప్రజలు
- ప్రేరణతో ముందడగేస్తోన్న జనం
- అంతటా పచ్చదనమే

సిద్దిపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారాన్ని ప్రజలు ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నారు. రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన స్ఫూర్తితో అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. మూడు సంవత్సరాలుగా మంత్రి తన జన్మదినం సందర్భంగా మొక్కలను నాటుతూ ప్రజల్లో, టీఆర్ఎస్ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపుతున్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను ఇప్పటికే అన్ని రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపారు. 'ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంలో వర్షాలు కురవాలి.. వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి' అంటూ మంత్రి హరీశ్‌రావు పెద్దఎత్తున ప్రజలను, నాయకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. బహిరంగ సభల్లో, సమావేశాల్లోనైనా మొక్కల గురించే ప్రధానంగా ప్రసంగిస్తున్నారు. చెట్లు లేనిది మానవ జీవితం లేదని ఎన్నో సందార్భాల్లో ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

పుట్టిన రోజున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మంత్రి ఎన్నోసార్లు పిలుపునిచ్చారు. ఈ మాట ఇటు నాయకుల్లో, అటు ప్రజల్లో, అధికారుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన చెప్పిన మాటను జనమంతా పాటిస్తున్నారు. పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, సీట్లు పంచడం బోకేలు ఇవ్వడం అనేది పాత పద్ధతి. మొక్కలు నాటడం అనే నూతన ఒరవడిని సృష్టించింది మంత్రి హరీశ్‌రావు దీనికి శ్రీకారం చుట్టారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, అంబటి వెంకట్ గౌడ్, బర్ల మల్లికార్జున్, నాయకులు గుండు శ్రీనివాస్, నాయకం వెంకటేశ్, గుడాల శ్రీకాంత్, సాకి ఆనంద్, వేలేటి రాధా కృష్ణశర్మ తదితరులే కాకుండా అనేక మంది తమ పుట్టిన రోజున మొక్కలు నాటారు.

మంత్రి ముందు చూపు

మొక్కల నాటే విషయంలో మంత్రి హరీశ్‌రావుకు చాలా ముందుచూపు ఉంది. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి పెద్దఎత్తున మొక్కలను నాటుతూనే ఉన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు నియోజకవర్గంలో మొక్కలు నాటడానికి ప్రణాళిక రూపొందిస్తారు. అధికారులను, ప్రజలను, నాయకులను అప్రమత్తం చేస్తారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటు ఉంటారు. ఒకప్పుడు ఆయన ఆధ్వర్యంలో నాటిన మొక్కలు ఇప్పుడు పట్టణానికి శోభను తీసుకొస్తున్నాయి.

స్మృతిలో ఓ మొక్క

పుట్టిన రోజు మొక్క నాటడం ఒక నూతన ఒరవడి అయితే... మరణించిన వారికి గుర్తుగా మొక్క నాటాలని మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో స్మృతివనం ఏర్పాటు చేశారు. చనిపోయిన వారిని స్మరించుకుంటూ మొక్క నాటాలని మంత్రి ఇచ్చిన సూచనలను ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు పాటిస్తున్నారు. వారి కుటుంబీకులు ఎవరైన చనిపోతే గుర్తుగా మొక్కను నాటి సంరక్షిస్తున్నారు. ఇలా పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని, చనిపోయిన వారిని స్మరించుకుంటూ మొక్కలు నాటుతున్నారు జనమంతా. ఇక కొందరు మొక్కను నాటి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇది మరికొందరిలో స్ఫూర్తిని నింపుతోంది. చాలా మంది మొక్కలు నాటడానికి ప్రేరణ ఇస్తోంది. ఈ మొక్కలు నాటే విషయాన్ని మంత్రికి పోస్ట్ చేయడంతోనే వారిని అభినందించి మరింత ప్రోత్సాహం ఇస్తున్నారు. దీంతో మొక్కలు నాటడం ఉద్యమంలా కొనసాగుతోంది. ప్రతి ప్రాంతం పచ్చని చెట్లతో శోభను సంతరించుకుంటోంది.

మొక్కలతోనే బతుకుదెరువు



మొక్కలతోనే మానవ మనుగడ సాగుతుంది. వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు. పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, బోకేలు ఇవ్వడం, స్వీట్లు పంచడమే కాకుండా మొక్కలు నాటాలి. దీని వల్ల వర్షాలు కురిసి మానవ జీవనం ఆనందంగా సాగుతుంది. మనిషి పుట్టిన తర్వాత వారిని వేసే తొట్టెలకు కట్టెనే, మనిషి చనిపోయినా అంతిమయాత్రలో పాడెకు కట్టెనే వాడుతాం. కావున కట్టె ప్రాధాన్యత మరిచిపోకుండా అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి.

- హరీశ్‌రావు, భారీనీటిపారుదల శాఖ మంత్రి







స్మృతి వనంలో మొక్కను నాటిన కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబీకులు (ఫైల్), పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటుతున్న నాయకం వెంకటేశ్ (ఫైల్), మొక్కను నాటుతున్న అనన్యారెడ్డి(ఫైల్)



బొల్లారంలో ఒడిషావాసులు నిర్మించుకుంటున్న సూర్య భగవాన్ దేవాలయం

బొల్లారం..

అందరికీ ఆశ్రయమిస్తోంది

- మినీ ఇండియాగా మారిన జిన్నారం మండలంలోని బొల్లారం
- దేశంలోని పలు ప్రాంతాల ప్రజలకు ఆవాసం
- పరిశ్రమల్లో ఉపాధి, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం
- భారీ పారిశ్రామికీకరణతో ప్రపంచస్థాయి గుర్తింపు
- అన్ని ప్రాంతాల సంప్రదాయాలతో నిత్యం పండుగ వాతావరణం

జిన్నారం: దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే చోట కనిపిస్తే విశేషంగా భావిస్తాం. కానీ ఒక గ్రామంలోనే వేల సంఖ్యలో అలాంటి జనం నివాసం ఉండటం ప్రత్యేకమనే చెప్పాలి కదా. దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలకు ఉపాధి, ఆశ్రయం కల్పిస్తోంది పారిశ్రామిక గ్రామం బొల్లారం. అందుకే ఈ గ్రామాన్ని మినీ ఇండియాగా పిలుస్తారు. ఇక్కడ పరిశ్రమల్లో ఉపాధి పొందే కార్మికులు, రహదారులపై చిరు వ్యాపారాలు చేసేవారు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్ షాపులు, స్వీట్‌కొట్లు, తోపుడు బండ్లు నిర్వహించే వారంతా స్థానికేతరులే.

విభిన్న ప్రాంతాల వారికి ఆశ్రయం

జిన్నారం మండలంలోని బొల్లారం పరిధిలో 250కు పైగా పరిశ్రమలుంటాయి. ఇక్కడ 50 వేల జనాభా ఉంది. 18 కాలనీలతో మినీ పట్టణాన్ని తలపిస్తుంది. స్థానికంగా వివిధ పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల ఆధారంగా 40 వేలకు పైగా స్థానికేతరుల జీవిస్తున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఒకే చోట నివాసం ఉండటంతో ఏడాది పొడుగునా ఇక్కడ వైవిధ్యం కనిపిస్తుంది. రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉన్న బొల్లారం ఇతర ప్రాంతాల ప్రజల జీవనాధారంలా మారింది. ఇక్కడ పరిశ్రమలే అన్ని ప్రాంతాల ప్రజలకు కేంద్రంగా మారాయి. వేల సంఖ్యలో కుటుంబాలు ఇక్కడ నివాసం ఉండటంతో నిత్యం రద్దీగాను ఉంటుంది. ఇక స్థానికంగా నివాసం ఉండే ఇతర ప్రాంతాల వారి పండుగలు, సంస్కృతి సంప్రదాయాలతో తరచూ ఏదో ఓ కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. ఇక్కడ నివాసం ఉండే ఒడిశా వాసులు సుమారు రూ.2 కోట్లు వెచ్చించి చేపట్టిన పూరీ జగన్నాథ స్వామి ఆలయం పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. అదే విధంగా బీహార్‌వాసులు సూర్య భగవాన్ దేవాలయం వద్ద ఏటా హరేరామ హరే కృష్ణ భజన ఉత్సవ కార్యక్రమాలు చేపడుతుంటారు. ఇక కర్నాటక, కేరళ, తమిళనాడు, అసోం, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, గుజరాత్, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల ప్రజల తమ సంప్రదాయ పండగలను ఘనంగా నిర్వహిస్తుంటారు.

పరిశ్రమలతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు

రాష్ట్రం, జిల్లాలోనే కాదు స్థానికంగా ఉన్న పలు ముఖ్యమైన పరిశ్రమలతో ఆసియా ఖండంలోనే బొల్లారం పేరెన్నిక గల ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఇక్కడ ఉన్న పలు ఫార్మ పరిశశ్రమలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించాయి. ఇక జిల్లాలో అత్యధిక జనాభాతో పాటు, పరిశ్రమలు కలిగి ఏటా రూ. 5 కోట్ల వరకు ఆదాయం గల పంచాయతీగా రికార్డు కెక్కింది. రాజకీయంగాను జిల్లా, మండల స్థాయిలో బొల్లారానికి ప్రత్యేకతలు ఉన్నాయి. జిన్నారం మండలంలో 20 ఏళ్లుగా మండల స్థాయి ముఖ్యమైన స్థానాలు ఈ గ్రామ నాయకులే చేపడితే 9 మంది ఎంపీటీసీలతో ఎంపీపీ సీటును నిర్ణయించే స్థాయిలో ఉంది. ఆర్థిక, అంగబలం గల నాయకులుగా ఇక్కడి రాజకీయ పార్టీల నాయకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోను పేరొందారు. అనేక ప్రత్యేకతలుండడంతో బొల్లారం గ్రామానికి విశిష్ట ప్రాముఖ్యం ఏర్పడింది.

అందరి సంక్షేమమే ధ్యేయం



బొల్లారంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవించటం ఆనందకరమం. స్థానికేతరులన్న భావనలు ఈ ప్రాంతంలో లేవు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది కుటుంబాలకు చెందిన 1500 వందల మందికి స్థానికంగా స్వంత నివాసాలు ఏర్పాటు చేశాం. త్వరలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం నివాసాలు కేటాయిస్తాం. పరిశ్రమలు, వ్యాపారాలు నిర్వహించే అందరికి పంచాయతీ తరఫున చేయూతను అందిస్తాం.

- రోజారాణి, సర్పంచ్





బొల్లారం గ్రామం ఏరియల్ వ్యూ, స్థానికేతరులు నిర్వహించే దుకాణాలు